## లోక్ అదాలత్‌కు భారీ స్పందన




# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 30 మార్చి-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## బీజేపీ గెలిస్తే చేపలు, గుడ్లు తినలేరు..



### ఎన్నికల వేళ మమత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 29:
పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే అధికార టీఎంసీ, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా టీఎంసీ అధినేత, సీఎం మమతా బెనర్జీ బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రజలు చేపలు, గుడ్లు తినలేరని వ్యాఖ్యానించారు. పురులియాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మమత ఈ వ్యాఖ్యలు చేశారు."బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు చేపలు తినడం లేదు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజలు చేపలు, మాంసం, గుడ్లు తినలేరు. మీరందరూ మీ మతాల్ని అనుసరిస్తారు. కానీ, బీజేపీ వాళ్లంతా ఒకేవైపు ఉంటారు. ఇతర మతాల మీద వారికి నమ్మకం లేదు. ధర్మం అంటే మానవత్వం అని శ్రీకృష్ణుడు చెప్పాడు. పని చేయడం ధర్మం. మంచి కోసం పని చేయడమే ధర్మం. కానీ, అల్లర్లు చేయడం, అమాయకుల్ని చంపడం ద్వారా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోంది. అందులోనూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలపైనే అధిక దాడులు జరుగుతున్నాయి. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలోనే దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. పని కోసం వేరే ప్రాంతాలకు వెళ్లి బెంగాలీ మాట్లాడేవారిపై ఇతర రాష్ట్రాల్లో దాడులు జరుగుతున్నాయి. కానీ, మేం ఎవరినీ అణచివేయం. టీఎంసీ అంటే శాంతి, మానవత్వం, అందరినీ గౌరవించడం.ప్రజలతో కలిసి పని చేయడం" అని మమత వ్యాఖ్యానించారు. బెంగాల్‌ను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే బీజేపీ కేంద్రంలో అధికారం కోల్పోతుందని ఆమె అంతకుముందు అన్నారు. బెంగాల్‌లో మిగతా 3లో..

## ఇరాన్‌పై దాడులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ




- యుద్ధం ఆపాలని డిమాండ్..
- అమెరికా బానిసత్వంలో తరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దేశాలు దాడులను నిరసిస్తూ
- కాంగ్రెస్, వామపక్షాలు, టీజెఎస్, ప్రజాసంఘాల యుద్ధ వ్యతిరేక ర్యాలీ, బహిరంగ సభ

మిగతా 3లో..

# రేవంత్, పొంగులేటిది వాటాల బంధం

- అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తం
- పొంగులేటిని బర్తరఫ్ చేయాల్సిందే
- స్పందించకుంటే గవర్నర్‌కు ఫిర్యాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గన్‌పార్క్ వద్ద ఎమ్మెల్యేలతో కలిసి నిరసన వ్యక్తంచేసిన కేటీఆర్




హైదరాబాద్, మార్చి 29:
మంత్రి పొంగులేటి, సీఎం రేవంత్‌రెడ్డిది వాటాల బంధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కొడంగల్-నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్ట్‌ను మంత్రి కంపెనీకి అప్పగించారని, రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న భూదందాలు చూస్తే వారు, వారి అనుచరుల వాటాల విషయం తెలిసిపోతుందని చెప్పారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడి ప్రజాధనాన్ని లూటీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. సర్కార్ స్పందించకుంటే గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టంచేశారు. అవసరమైతే ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతామని హెచ్చరించారు. ఆదివారం అసెంబ్లీ ఎదుట గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి నిరసన తెలిపారు'మైనింగ్

## అసెంబ్లీ వ్యవహారంపై బిఆర్ఎస్ ఆగ్రహం

- మైనింగ్‌పై హౌస్ కమిటీకి డిమాండ్..
- మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మిగతా 3లో..

## అక్రమాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పోరు..



- అసెంబ్లీకి ముఖం చాటేసిన పొంగులేటి!

హైదరాబాద్, మార్చి 29:
మంత్రి పొంగులేటి ఆదివారం అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. అసెంబ్లీలో ఓవైపు తన అక్రమాలపై పెద్ద ఎత్తున రచ్చ జరుగుతుంటే సభలో ఉండి సమాధానం చెప్పాల్సింది పోయి అసెంబ్లీలో ఆయన అడుగు కూడా పెట్టలేదు. అసెంబ్లీకి రాకుండా కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం కోసం ఆయన కేరళ వెళ్లారు.

## మూసీలో లక్షన్నర కోట్ల అవినీతి!..

- ప్రజలను భయపెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ శతాబ్దపు మోసం అభయహస్తం మ్యానిఫెస్టో
- అరాచకాలను అడ్డుకునేందుకు సిద్ధంకావాలి
- ఇంటింటికీ వెళ్లి వివరించి ప్రజల్లో చైతన్యం తేవాలి
- బీఆర్ఎస్వీ నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్, మార్చి 29:
సాములపై ప్రశ్నిస్తే సీఎం రేవంత్ బెదిరింపులకు దిగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన సందర్భంలో కూడా ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణి ప్రదర్శించారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు అడిగితే విజిలెన్స్ కేసులు, ప్రతిపక్షంగా తాము నిలదీస్తే బెదిరిస్తున్నారని, కాంగ్రెస్ నడిపేది సర్కారా.. రౌడీ దర్బారా? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డికి బెదిరింపులకు బీఆర్ఎస్ ఎప్పటికీ భయపడదని కేటీఆర్ తేల్చిచెప్పారు. మూసీ సుందరీకరణ ముసుగులో రేవంత్‌రెడ్డి చేస్తున్న భారీ కుంభకోణంపై నగర ప్రజల్లో చైతన్యం కల్పించాలని బీఆర్ఎస్వీ నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ అరాచకాలను అడ్డుకునేందుకు విద్యార్థి విభాగం సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 2న ప్రెస్‌క్లబ్‌లో ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం మిగతా 3లో..

## బీఆర్ఎస్‌లోకి చేరిన వారికి సముచిత స్థానం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి సమక్షంలో భారీగా చేరికలు
- గులాబీ కండువాలు కప్పి సాద రంగా ఆహ్వానించిన కేటీఆర్

హైదరాబాద్, మార్చి 29: బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణభవన్‌లో ఆసిఫాబాద్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గౌరవప్రదమైన బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని, రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకే బీఆర్ఎస్‌లో చేరామని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ తదితరులు ఉన్నారు.



# ఏఐ కంపెనీలపై పన్ను!..




- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఐటీ నిపుణుల ఫైర్
- 'పీపుల్ క్రెడిట్స్' పేరుతో వసూలు చేయాలట
- మరోసారి సీఎం రేవంత్‌రెడ్డి విచిత్ర వ్యాఖ్యలు
- ఏఐ వినియోగిస్తున్న కంపెనీలకు శిక్ష వేస్తారా?
- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ఐటీ నిపుణుల ఫైర్

హైదరాబాద్, మార్చి 29:
'కృత్రిమ మేధ(ఏఐ)తో ఉపాధి కోల్పోయే వారిని ఆదుకునేందుకు ఏఐ సంస్థలపై పన్ను విధించాలి. కాలుష్యానికి 'కార్బన్ క్రెడిట్స్' వసూలు చేసినట్టే, ఏఐ కంపెనీలకు 'పీపుల్ క్రెడిట్స్' పేరిట పన్ను విధించాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇవి. ప్రపంచం మొత్తం కృత్రిమ మేధ జపం చేస్తుంటే, ఏఐ ఆధారిత కంపెనీలను ఆకర్షించేందుకు దేశాలు, రాష్ట్రాలు పోటీ పడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం తనదైన శైలిలో మిగతా 3లో..

## తమిళనాడు ఎన్నికల్లో దళపతి విజయ్ సంచలన నిర్ణయం..

### రెండు స్థానాల నుంచి పోటీ!

హైదరాబాద్, మార్చి 29:
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయన ఈ ఎన్నికల్లో ఏకంగా రెండు నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగబోతున్నాడు. ఆదివారం పార్టీ అభ్యర్థుల పూర్తి జాబితాను విడుదల చేసిన ఆయన, తాను ఎక్కడి నుంచి పోటీ చేస్తున్నారనే విషయాన్ని స్వయంగా ప్రకటించారు.తాను బ్యాలెట్ పేపర్‌పై 'సి. జోసెఫ్ విజయ్' అనే పేరుతో పోటీ చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఆయన పోటీ చేస్తున్న ఆ రెండు నియోజకవర్గాలు పెరంబూర్ (చెన్నై), తిరుచిరాపల్లి ఈస్ట్ (ఁతీఅఎష్ట్రఎ జుఖర్). విజయ్ తన పార్టీ ఎన్నికల చిహ్నమైన 'విజిల్'ను ప్రస్తావిస్తూ.. ఇది కేవలం ఎన్నికలు కావని, ఇదొక "విజిల్ విప్లవం" అని పేర్కొన్నారు. ఈ



ఎన్నికల్లో ఎలాంటి భారీ బలం, బలగం లేని సాధారణ మధ్యతరగతి నేపథ్యం ఉన్నవారికే తాము టికెట్లు కేటాయించామని ఆయన తెలిపారు. ఈ పోరు కేవలం తమ 'ప్రజల కూటమి (టీవీకే)' మరియు ప్రస్తుత అధికార పక్షమైన 'స్టాలిన్ కూటమి (డీఎంకే)' మధ్య మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్ మరియు తిరుచ్చి ఈస్ట్.. ఈ రెండు నియోజకవర్గాలు కూడా ప్రస్తుతం అధికార మిగతా 3లో..

## రాఘవ కన్‌స్ట్రక్షన్స్ బరితెగింపు..

- పొంగులేటి రాజీనామా చేసి విచారణ ఎదుర్కోవాలి : హరీశ్‌రావు
- నిబంధనలు తుంగలో తొక్కి దర్జాగా దందా
- సభ్యులతో హౌస్ కమిటీ ఏర్పాటు చేయండి
- పొంగులేటి రాజీనామా చేసి విచారణ ఎదుర్కోవాలి
- సభలో బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్



హైదరాబాద్, మార్చి 29:
ఎలాంటి అనుమతులు లేకుండానే జీవో 111 పరిధిలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ భారీ స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసిందని, డీజిల్ జనరేటర్లపై నడుపుతూ నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా అక్రమ దందా కొనసాగిస్తున్నదని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై విపక్ష సభ్యులతో హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని, లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శనివారం శాసనసభలో మైనింగ్ శాఖ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ మైనింగ్ శాఖలో పెద్ద ఎత్తున అవినీతి, కుంభకోణం జరుగుతున్నదని, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నదని తెలిపారు. అక్రమ మైనింగ్ యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నదని పేర్కొంటూ పలు ఆధారాలు, అధికారులు ఇచ్చిన నోటీసులను సభ ముందుంచారు. మిగతా 3లో..

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకుల ముందస్తు అరెస్ట్





**బలగం టీవీ, హైదరాబాద్ (మార్చి- 29) :** రేపు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈరోజు ఉదయం తెలంగాణ ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ గారిని అరెస్టు చేయడం జరిగిందని అలాగే ఉద్యమకారుల ఫోరమ్ నాయకులను ఈ ప్రభుత్వం అరెస్టులతో నిర్బంధించడం బాధాకర మన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒకరు మన లక్ష్యం కోసం మన హక్కుల కోసం కలిసి పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ గారు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు . రేవంత్ రెడ్డి గారు మాకు సమయం ఇవ్వాలని త్వరలోనే కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేస్తామని చెప్పిన విధంగా వారిసూచన మేరకు రేపు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు 250,గజాల భూమి 25,000 పెన్షన్. సంక్షేమ బోర్డు. గుర్తింపు కార్డు. హెల్త్ ఇన్సూరెన్స్ హామీఇచ్చి తీర అధికారంలోకి వచ్చి 25 నెలలు గడుస్తున్న ఇంతవరకు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చేంతవరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వమే కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించాలన్నారు. గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ఫిబ్రవరి నెలలోనే కమిటీ వేసి ప్రక్రియ ప్రారంభం చేస్తామని ఒక కమిటీ వేసి ఉద్యమకాలను గుర్తిస్తామని చెప్పడం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వం ద్వారా ఒక కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు. లేకపోతే ఉద్యమకారుల అగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈరోజు అరెస్టు అయిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మామిడాల రమణ. కొండశంకర్. బింగి ఇజ్జగిరి.కొక్కుల ఆంజనేయులు. గుజ్జె దత్తాద్రి.ఖ జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు చిలుక శారద. తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## అసెంబ్లీ వ్యవహారంపై బిఆర్ఎస్ ఆగ్రహం



- మైనింగ్‌పై హౌస్ కమిటీకి డిమాండ్..
- మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్



**బలగం టీవీ, హైదరాబాద్:** మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశంలో అసెంబ్లీ నిర్వహణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు అసెంబ్లీ జరిగిన తీరు ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా నిలిచిందని ఆయన విమర్శించారు. పవిత్రమైన శాసన సభను అధికార దుర్వినియోగంతో గాంధీ భవన్‌లా మార్చారని ఆరోపించారు.ఇల్లీగల్ మైనింగ్ అంశంపై తమ ఉపనేత టి. హరీష్ రావు ఆధారాలతో సహా అసెంబ్లీలో వివరించారని తెలిపారు. ఈ అంశంపై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. సంబంధిత శాఖ మంత్రికే ఇల్లీగల్ మైనింగ్ గురించి అవగాహన లేదని విమర్శిం చారు.హౌస్ కమిటీకి బదులుగా జదీ-జ×ణ విచారణ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం విచిత్రమని తలసాని వ్యాఖ్యాని ంచారు. తమ నిరసనను దారి మళ్లించేందుకు కుల రాజకీయాలు తీసుకొచ్చారని ఆరోపించారు. స్పీకర్‌ను ఎప్పుడూ కులం ఆధారంగా చూడలేదని స్పష్టం చేశారు.అసెంబ్లీలో ఎథిక్స్ కమిటీ లేకపోయినా, సభ్యులను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేస్తామని చెప్పడం విచిత్రమని అన్నారు. కడియం శ్రీహరి వ్యవహార శైలిపై కూడా విమర్శలు చేశారు. భట్టి విక్రమార్కపై గౌరవం ఉందని, ఆయన పాదయాత్రను గుర్తు చేసిన ముఖ్యమంత్రి ఆయన్నే సీఎం చేయవచ్చుకదా అని ప్రశ్నించారు. సభలో అధికార పార్టీ సభ్యుల చేత బిఆర్ఎస్‌పై దాడులు చేయించారని ఆరోపించారు. వెనుకబడిన తరగతుల సంక్షే మం పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవానికి అమలు కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ కూడా హౌస్ కమిటీ డిమాండ్ చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. సభను తప్పుదారి పట్టించి బిఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేయడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. ద్రవ్య వినియోగ బిల్లుపై అభ్యంతరం వ్యక్తం చేసినందుకే తమను సస్పెండ్ చేశారని తెలిపారు. సభలో మాట్లాడే హక్కు తమకు ఉందని స్పష్టం చేశారు.ఇల్లీగల్ మైనింగ్‌పై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలనే తమ డిమాండ్‌పై బిఆర్ఎస్ నిలబడుతుందని తలసాని తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి అంశాలపై కూడా విచారణ చేయాలని ప్రభుత్వం చెబితే స్వాగతమేనన్నారు. దళిత సంక్షేమం కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక కార్యక్రమాలు చేపట్టారని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

# ఇరాన్‌పై దాడులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ










- యుద్ధం ఆపాలని డిమాండ్..
- అమెరికా బానిసత్వంలో తరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దేశాలు దాడులను నిరసిస్తూ
- కాంగ్రెస్, వామపక్షాలు, టిజెఎస్, ప్రజాసంఘాల యుద్ధ వ్యతిరేక ర్యాలీ, బహిరంగ సభ











**బలగం టీవీ, హైదరాబాద్ (మార్చి- 29) :** అమెరికా బానిసత్వంలో తరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వగురువు నని చెప్పుకోవడం సిగ్గుచేటాని పలువురు వక్తలు విమర్శిం చారు. ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దేశాలు దాడిని నిలువరించేందుకు ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల యుద్ధాన్ని నిరసిస్తూ చార్మినార్ నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ (ఎం), టిజెఎస్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమెక్రసీ, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళా , రైతు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధానికి, అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. యుద్ధ నివారణకు ప్రధాని చోరవ తీసుకోవాలని శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీ అనంతరం ఎగ్జిబిషన్ మైదానంలో టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అధ్యక్షతన సభ నిర్వహిం చారు. ఈ సభను ఉద్దేశించి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్.కె.నారాయణ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా రాక్షసత్వానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ సంపద ఉంటే అక్కడ దాడులకు పాల్పడుతూ ఆ దేశాలను హస్తగతం చేసుకునేందుకు యత్నిస్తున్నారని ప్రపంచ దేశాలు ఏకమై దీనిని అడ్డుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ యుద్ధాన్ని ప్రపంచ వ్యాప్తంగా 90 శాతం మంది ప్రజలు వ్యతిరేకిస్తున్నా మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికాకు వ్యతిరేకంగా మాత్రం నోరు మెదపకుండా బానిసగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే యుద్ధ నివారణకు ప్రధాని చోరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఏలాంటి కారణం లేకుండానే ఇరాన్‌పై అమెరికా చేస్తున్న యుద్ధంతో సామ్రాజ్యవాదం అసలు స్వరూపం ప్రజల ముందు ఆవిష్కృతమైందన్నారు. యుద్ధం పేరుతో మానవత్వ విలువలను ధ్వంసం చేస్తూ అమాయక ప్రజలను అత్యంత అమానవీయంగా చంపడం టెర్రరిజం కాదా అని ప్రశ్నించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ ఎండీ. రియాజ్ మాట్లాడుతూ ఇరాన్ దేశంతో మన దేశానికి అవినాభావ సంబంధా ఉన్నాయని వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యవహరించడం సరికాదన్నారు. ఇరాన్‌పై అమెరికా దాడులు మొదలు పెట్టాగానే కాంగ్రెస్ పార్టీ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శాంతి సందేశాన్ని విడుదల చేసిందని తెలిపారు. సిపిఐ(ఎం) జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు మాట్లాడుతూ యుద్ధానికి వ్యతిరేకంగా బ్రిక్స్‌లో 4 దేశాలు వ్యతిరేకంగా మాట్లాడితే బ్రిక్స్‌కు అధ్యక్షుడుగా ఉన్న ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ మాత్రం కనీసం ఖండించే సాహసం కూడ చేయకపోవడం సిగ్గుచెట్టాన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూప్రపంచ మానవళికి వ్యతరేకంగా జరుగుతున్న ఆ ధర్మ యుద్ధాన్ని తక్షణమే నిలిపి వేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అధికార ప్రతినిధి చలపతి రావు మాట్లాడుతూ గతంలో ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడి చేసినప్పుడు ప్రపంచ దేశాలు వ్యతిరేకించకపోవడంతో దానిని ఆసరాగా తీసుకుని ఇప్పుడు ఇరాన్‌పై దాడికి పాల్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నరసింహా, సిపిఐ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మారెడ్డి, ఎన్.జ్యోతి, ఎస్.ఛాయాదేవి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, తాండూర్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజు, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలీఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్.శ్రీకాంత్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ఎఐటియుసి సీనియర్ నాయకులు బి.వి.విజయలక్ష్మి, అరసం నేతలు కెవిఎల్, జి. చంద్రమోహన్ గౌడ్, నగర సిపిఐ నాయకులు కళ్యాణ్, అనిల్ కుమార్, చెట్టికింది శ్రీనివాస్, ఎండిసలీం తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలల అంతర్గత చదరంగం పోటీలకు విశేష స్పందన








**బలగంటీవీ, కరీంనగర్:** నగరంలోని భగత్ నగర్ సిద్ధార్థ పాఠశాలలో సిద్ధార్థ పాఠశాలల అంతర్గత చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఆది వారం జరిగిన పోటీలో 80 మంది విద్యా ర్థులు పాల్గొని వారి మేధాశక్తిని చాటారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాలల ఛైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ చదరంగం ఆటతో విద్యార్థులకు మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందని అందుకు చదరంగం క్రీడ నేర్చుకునేటట్టు పిల్లలను చూడాలని తల్లిదం డ్రులకు సూచించారు. చదరంగం ఆటలో ఎంతోమంది కరీం నగర్ కుచెందిన విద్యార్థులు నేషనల్ ఇంటర్నేషనల్ క్రీడా కారులుగా ఉన్నారని అందుకు ప్రోత్స హిస్తున్న జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య అకాడమీ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్‌నుఅభినం దించారు.అనంతరం గెలుపొందిన విద్యార్థు లకు సిద్ధార్థ విద్యాసంస్థల ఛైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెమోక్ర టిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ కరీంనగర్ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు తాటి పెల్లి సతీష్ బాబు, కంకటి సుజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ మార్క అనిల్, కోచ్‌లు తరుణ్, అభిరామ్, రేవిక్, పృధ్వి, విశాల్,బి.జీవన్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## శ్రీరామ చంద్రుని కార్యానికి భారీ విరాళం

- 150 సిమెంట్ బస్తాలు అందజేసిన జూపెల్లి వెంకట్ రావు



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** సీతారాముల సేవలో జూపెల్లి వెంకట్ రావు తమ కుటుంబ తరఫున విశిష్ట సేవను అందించారు. స్వామి వారి సేవ కోసం 150 సిమెంట్ బ్యాగులను విరాళంగా సమర్పించారు.ఈ సందర్భంగా వెంకట్ రావు మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణం మరియు అభివృద్ధి కార్యక్రమా లకు తమ వంతు సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉం దని తెలిపారు. భక్తుల సహకారంతో స్వామి వారి సేవ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. స్థానిక భక్తులు మరియు నిర్వాహకులు జూపెల్లి వెంకట్ రావు కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విరాళం ద్వారా దేవాలయ నిర్మాణ పనులు వేగ వంతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో పలువురు భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

## బీజేపీ గెలిస్తే చేపలు, గుడ్లు తినలేరు..

నాలుగోసారి వరుసగా అధికారం చేపడితే, అన్ని పార్టీలతో కలిసి ఢిల్లీని ఆక్రమిస్తామని మమత హెచ్చరించారు. బీజేపీ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే వాళ్లు ఇక్కడ బుల్డోజర్లు వాడుతారని విమర్శిం చింది. ఎన్నికల సంఘం కూడా బీజేపీ కోసమే పని చేస్తుందని మమత ఆరోపించింది. వచ్చే నెలలో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

## రేవంత్, పొంగులేటిది వాటాల బంధం

మాఫియాకు ప్రభుత్వ వత్తాసు సిగ్గు సిగ్గు..రేవంతూ! పొంగులేటి దోపిడీలో ఎంతున్నది నీ వంతు?' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌ను ఆధారాలతో అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు చేయడం వల్ల ప్రభుత్వం కలవరపడ్డదని చెప్పారు. ప్రభుత్వమే ఇచ్చిన డాక్యుమెంట్ల ఆధారంగా పొంగులేటి అవినీతి వ్యవహారాన్ని బహిర్గతం చేశారని గుర్తుచేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ఇతర కంపెనీలపై చర్యలు తీసుకున్న ప్రభుత్వం 'రాఘవ'ను ఎందుకు వదిలిపెట్టిందని ప్రశ్నించారు. మంత్రి కంపెనీ కావడం..ముఖ్యమంత్రి పాత్ర ఉండటం వల్లే అధికారులు ఉపేక్షించారని అనుమానం వ్యక్తంచేశారు.

## మూసీలో లక్షన్నర కోట్ల అవినీతి!..

ఏర్పాటుచేయాలని చెప్పారు.ఏప్రిల్ 4నుంచి 14వరకు వరకు 50బృందాలుగా ఏర్పడి మూసీ పరీవాహక ప్రాంతాలు, బస్తీలు, గల్లీల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి మూసీ ప్రక్షాళన వెనుక ఉన్న కాంగ్రెస్ కుట్రను వివరించాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లు, ప్రత్యేక టీషర్టులతో క్యాంపెయిన్ నిర్వహించాలని, విద్యార్థుల దెబ్బకు ప్రభుత్వం దిగొచ్చేలా ప్రజల్లో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో శనివారం సాయంత్రం బీఆర్ఎస్వీ హైదరాబాద్ నగర నేతలతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. వేల ఇండ్లు కూలగొట్టిన వ్యక్తిగా చరిత్రలో మిగిలిపోతావో.. లేక పద్ధతి మార్చుకుంటావో తేల్చుకో రేవంత్‌రెడ్డి అని హితవు పలికారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లు వేసింది ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు కోసం మాత్రమేనని, పేదల ఇండ్లు కూల్చితే ఊరుకోవడానికి కాదని స్పష్టంచేశారు.


## ఏఐ కంపెనీలపై పన్ను!..

విచిత్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ శుక్రవారం నిర్వహించిన 'ఏఐ పాలసీ సింపోజియం'లో వర్చువల్‌గా సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన 'ట్యాక్స్' ప్రతిపాదన తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఆచరణ సాధ్యం కాని, ఏమాత్రం అవగాహన లేని ఆలోచన అంటూ ఐటీ రంగ నిపుణులు మండిపడుతున్నారు.కంపెనీలు వెనుకడుగు వేసే ప్రమాదం.. మల్టీ నేషనల్ కంపెనీలు మన దేశంలో పెట్టుబడులు పెట్టాలంటే పెద్దఎత్తున రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే గూగుల్, అమెజాన్, సహా ఇతర ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు ప్రభుత్వాలు రాయితీ ఇస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏఐ కంపెనీలకు పోటీపడి ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెట్టుబడులను ఆకర్షించడంలో తీవ్ర ఆటంకంగా మారుతాయని ఐటీరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు ప్రకటనలతో అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకడుగు వేసే ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరిస్తున్నారు. మన దేశంలో ఇప్పటికే ప్రధాన నగరాల్లో ఐటీ కంపెనీల పెట్టుబడుల విషయంలో పోటీ నెలకొన్నదని గుర్తుచేస్తున్నారు. కంపెనీలను భయపెట్టేలా సీఎం చేసిన ప్రకటనతో కంపెనీలు ఇతరరాష్ట్రాలకుతరలివెళ్లేప్రమాదంఉన్నదనిఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

## రాఘవ కన్‌స్ట్రక్షన్స్ బరితెగింపు..

గనుల శాఖ అనేది ప్రభుత్వానికి నాన్-టాక్స్ రెవెన్యూ తెచ్చిపెట్టే అత్యంత కీలకమైన శాఖ అని, ఇలాంటి శాఖలో అధికారులు, ప్రభుత్వం ఎంత జాగ్రత్తగా పనిచేస్తే ఖజానాకు అంత ఆదాయం వస్తుందని, ఆ నిధులతో అభివృద్ధి, సంక్షేమం చేపట్టవచ్చని తెలిపారు. కానీ ఇవాళ మైనింగ్ శాఖలో పెద్ద ఎత్తున అవినీతి, కుంభకోణం జరుగుతున్నదని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నదని, రాష్ట్ర ఆదాయానికి తూట్లు పడొద్దు అన్నదే తమ తపన అని చెప్పారు. హైదరాబాద్ నడిబొడ్డున, నగరాన్ని ఆనుకునే పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ వ్యాపారాలు జరుగుతున్నాయని వివరించారు. 'రాజ్యాంగం మీద ప్రమాణం చేసి వచ్చిన మనందరికీ రాష్ట్ర వనరులను కాపాడే బాధ్యత ఉన్నది. జీవో 111ను ఉల్లంఘిస్తూ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ దందా కొనసాగిస్తున్నది. నిబంధనలు పాటించకుండా, అనుమతులు సైతం లేకుండానే దర్జాగా దందా చేస్తున్నది. నిబంధనల ప్రకారం జీవో111 పరిధిలోని శంషాబాద్ మండలం కొత్వాల్ గూడలో (సర్వే నంబర్ 62, 63) ఎలాంటి కాలుష్య పరిశ్రమలు పెట్టకూడదు.కానీ అకడ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ భారీ స్టోన్ క్రషర్‌ను డీజిల్ జనరేటర్లపై ఇష్టారాజ్యంగా నడుపుతున్నది. ఈ ప్రభుత్వం తెచ్చిన జీవో 26 (స్టోన్ క్రషర్ రూల్స్ 2026) ప్రకారం, స్టోన్ క్రషర్ పెట్టాలంటే మినరల్ డీలర్ లైసెన్స్ (ఎండీఎల్) ఉండాలి. పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నుంచి సీఎఫ్ఈ (కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్), సీఎఫ్‌వో (కన్సెంట్ ఆఫ్ ఆపరేషన్) సర్టిఫికెట్లు తీసుకోవాలి. ఇందులో ఏ ఒక నిబంధన కూడా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పాటించలేదు. రాఘవా కన్‌స్ట్రక్షన్స్‌కు ఎండీఎల్ లైసెన్స్ కానీ, సీఎఫ్ఈ, సీఎఫ్‌వో సర్టిఫికెట్లు కానీ లేవు. రిజిస్ట్రేషన్ కూడా లేదు. విద్యుత్తు కనెక్షన్ లేకుండా డీజిల్ జనరేటర్ల మీద క్రషర్ నడుపుతున్నారు. కరెంట్ కనెక్షన్ తీసుకోవాలంటే ఈ అనుమతులన్నీ ఉండా లి. అవి లేనందున డీజిల్ జనరేటర్లతో క్రషింగ్ చేస్తున్నారు' అని ఆధారాలతో వివరించారు.

## తమిళనాడు ఎన్నికల్లో దళపతి విజయ్ సంచలన నిర్ణయం..



డీఎంకే పార్టీ చేతిలోనే ఉన్నాయి. పెరంబూర్‌లో డీఎంకే ఎమ్మెల్యే ఆర్.డి. శేఖర్‌తో, తిరుచ్చి ఈస్ట్‌లో డీఎంకే అభ్యర్థి ఇనిగో ఇరుదయరాజ్‌తో విజయ్ తలపడనున్నారు. ఈ సందర్భంగా టీవీకే పార్టీ కొన్ని కీలక హామీలను ప్రకటించింది. రాష్ట్రంలో సంపూర్ణ డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు చేయడం, నిరుద్యోగ యువతకు మరియు మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం అందించడం, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకత మరియు జవాబుదారీతనం తీసుకురావడం వంటివి ఇందులో ఉన్నాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.

# గురుకుల పాఠశాలలో మద్యం సేవిస్తున్న విద్యార్థులు.. రోజుకొకరు మాయం..



కొల్లాపూర్-మార్చి 29

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము పెద్ద కొత్తపల్లి మండలంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో విద్యార్థులు మద్యం సేవిస్తూ రోజుకొక విద్యార్థి పాఠశాల నుండి మాయమవుతున్నారని బిజెవైఎం నాయకులు విమర్శిస్తూ ఆందోళన చేపట్టారు. పాఠశాలలో మద్యం సేవిస్తున్న విద్యార్థుల విషయం రోజుకు ఒకరు విద్యార్థులు పాఠశాల నుండి మాయం అవుతున్న విషయం తెలుసుకున్న బీజేవైఎం నాయకులు గురుకుల పాఠశాలకు చేరుకొని ఆరా తీయగా అనేక అనుమానాలు ప్రశ్నలు ఎదురవుతున్నాయి అని వాటికి పాఠశాల ప్రిన్సిపాల్ ఏమాత్రం సమాధానం చెప్పడం లేదని బిజెవై ఎం నాయకులు విమర్శించారు. పెద్దకొత్తపల్లి మండలం లోని గురుకుల పాఠశాల ఆవరణ ముందు బిజెపి నాయకులు ఆదివారం మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వస్తే గాని పిల్లలను పంపించకుండా చూస్తున్నటువంటి పాఠశాల యాజమాన్యం, అసలు గురుకుల పాఠశాల లోనికి మద్యం సీసాలు ఏ విధం గా వచ్చాయో, సమాధానం చెప్పాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను డిమాండ్ చేశారు. గతంలో ఇదే పాఠశాలలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం మూలం గా ఫుడ్ పాయిజన్ జరిగి ఆసుపత్రిపాయలైన విద్యార్థులు విషయం మరువకముందే, ఈరోజు విద్యార్థులు మధ్యము తాగుతూ , పాఠశాల నుండి విద్యార్థులు మాయమవుతున్న సంఘటన వెలుగులోకి రావడం తీవ్ర బాధాకరమని అన్నారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులే విద్యార్థులకు మద్యం అలవాటు చేస్తున్నారా. అని బీజేవైఎం నాయకులు పెద్దకొత్తపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. పెద్దకొత్తపల్లి మండలం లోని గురుకుల పాఠశాల లో విద్యార్థులు మద్యం సేవించడం పాఠశాలల నుండి విద్యార్థులు మాయమవుతుండటం , పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌జరిగి విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్న కొల్లాపూర్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక శాఖల జూపల్లి కృష్ణారావు ఇంత నిర్లక్ష్యం చూపించడం నేరం అని, గురుకుల పాఠశాలలో జరుగుతున్న సంఘటన విషయం లు మంత్రి జూపల్లి కృష్ణారావు కనీసం తెలుసుకోక పోవడం విచా రణ జర్పించకపోవడం మంత్రి నిర్లక్ష్యాలకు నిదర్శనం అని , మంత్రి తీరు ఆశాస్పదం గా ఉందని బిజె వై ఎమ్ నాయకులు విమర్శించారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నటువంటి గురుకుల పాఠశాల యాజమాన్యాన్ని సస్పెండ్ చేయవలసిందిగా బీజేవైయం నాయకులు డిమాండ్ చేశారు.లేకుంటే పెద్ద కొత్తపల్లి మండల కేంద్రం లో ధర్నాలు ఆందోళన చేయాల్సి వస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యాలయం ను, కలెక్టర్ కార్యాలయం ను ముట్టడి చేయవలసి వస్తుంది అని బిజెవైఎం నాయకులు హెచ్చరించారు.

# లోక్ అదాలత్‌కు భారీ స్పందన

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



హైదరాబాద్-మార్చి29 :

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజి కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షి దారులు విజయవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 5399 కేసులుగా గుర్తించబడినదని తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 423 పరిష్కరించగా, 1017 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 3812 ఉండగా వాటికి రూ 38,13,000/- ఫైన్ విధించినట్లు తెలియజేశారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 49 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 9,95,846/- ఉత్తర్వులు వచ్చినట్టు తెలిపారు. ప్రత్యేకంగా 147 ఎక్సైజ్ కేసులను పరిష్కరించినట్లు దానికి గాను 7,35,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు,నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన పోలీసు సిబ్బంది ఉట్నూర్ ఎఎస్పీ రుత్వి ఓక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి సిబ్బంది సీఐ అంజమ్మ, ఎస్ఐలు దివ్యభారతి, హకీం, సిబ్బంది సుభాష్ యాదవ్, శ్రీనివాస్, అత్తవుల్లా, లఖన్, వినోద్, సతీష్వర్, పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామ సర్పంచ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట జిల్లా-మార్చి 29 :

సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం సీతారాం పల్లి గ్రామంలో ముదిరాజ్ కులానికి సంబంధించిన కొంతమంది మహి ళలు గ్రామ శివారులో ఉన్నటువంటి గుండ్రె టికుంటలో చేపలు పడుతున్నటువంటి సమయంలో గ్రామ సర్పంచ్ అయిన చింతల రత్నాకర్ గౌడ్ వారిని చూసి బూతు మాటలు తిడుతూ అందులో చేపలు పడుతున్నటువంటి ఒక మహిళ భర్తకు ఫోన్ చేసి చెప్పడానికి రానటువంటి మాటలతో బూతు పదజాలంతో ఓ మహిళను తిడుతుంటే సదరు మహిళలకు సంబంధించినటువంటి కుమారుడు అదే సమయం ఆ ఫోన్ మాట్లాడుతున్నటువంటి వ్యక్తి పక్కనే ఉన్న వారి కుమారుడు ఫోన్ తీసుకొని ఎందుకు ఇలా మాట్లాడుతున్నావు నీదేమైనా పట్టా భూమి ఉందా లేదంటే చెరువు ఏమైనా నీదా అని అడిగినందుకు గ్రామ సర్పంచ్ చింతల రత్నాకర్ గౌడ్ అధికార దాహంతో బూతు మాటలు తిడుతూ జాతి గౌరవాన్ని కించపరిచే విధంగా ముదిరాజుల వృత్తిని కించపరిచే విధంగా మాట్లాడినటువంటి సర్పంచ్ గతంలో కూడా గ్రామంలో సర్వేనెంబర్ 68 లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కబ్జా చేసినటువంటి పరిస్థితి పలుమార్లు ఎమ్మార్వో గారికి కలెక్టర్ ఆర్డీఓ గార్లకు వినతులు అందజేసినప్పటికీ కూడా తూతూ మంత్రంగానే కాలం వెలదీస్తున్న పరిస్థితి ఇట్లాంటి వాడిని సమాజం నుంచి సమాజ బహిష్కరణ చేయాల్సిందిగా అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రభుత్వం అధికారులను సభ్య సమాజం సిగ్గుపడే విధంగా వారి మాటలు ఉన్నాయన్నారు. తక్షణమే ఇట్లాంటి వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 11,193 కేసులు పరిష్కారం

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్



సిద్దిపేట-మార్చి 29 :

జాతీయ లోక్అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబడినట్లు పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన లోకు అదాలత్లో జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 11,193 కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు. వాటిలో: ఐపీసీ కేసులు- 733, డీడీ కేసులు- 7995 ,ఈపెట్టీ కేసులు- 2465 ఈ కేసుల పరిష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందించడంతో పాటు, కోర్టులపై ఉన్న భారం కూడా తగ్గినట్లు వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ విధమైన అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణలో అన్ని జిల్లాల కంటే సిద్దిపేట జిల్లా అత్యధిక సంఖ్యలో కేసుల పరిష్కారాలను నమోదు చేసి అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు లోక్ అదాలత్ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది సంబంధిత శాఖలందరికీ అభినందనలు తెలిపారు.

# అక్రమాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పోరు..

(మొదటిపేజీ తరువాయి)



ఆయన అక్రమాలపై అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో పోరాడుతున్నది. మంత్రి పొంగులేటి క్రషర్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని, ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నది. ఇదే అంశంపై రెండు రోజులుగా బీఆర్ఎస్ సభను స్తంభింపజేసింది. ఇలాంటి పరిస్థితుల్లో సభలో జరిగే అంశాలతో సంబంధమే లేనట్టుగా మంత్రి ఎంచక్కా కేరళ ఎన్నికల ప్రచారానికి వెళ్లడం గమనార్హం. అక్కడ పతనంతిట్ట జిల్లా ఆదూర్ అసెంబ్లీ నియోజకవర్గ యూడీఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి శాంతకుమార్ (కాంగ్రెస్ పార్టీ)కు మద్దతుగా వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. దీంతో మంత్రి పొంగులేటి తీరుపై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఆయనపై జరుగుతున్న చర్చను వదిలి.. కేరళకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ఆయనకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం ఇరకాటంలో పడితే.. ఆయన మాత్రం ఏమీ పట్టనట్టుగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో ఉంటే.. ఆయనకు అంటిన అవినీతి బురదను తామంతా అంటించుకోవాలా? తామే కడిగేయాలా? అంటూ ప్రశ్నిస్తుండటం గమనార్హం.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...



పాపన్నపేట-మార్చి,29

మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన ఫిరంగి సత్యనారాయణ (50) కల్లు వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నాడు.కాగా వారం రోజుల క్రితం ఈయన పెద్ద కూతురు ఎంగేజ్‌మెంట్ జరిగింది.దీంతో త్వరలో పెళ్లి ఉండడంతో పెళ్లికి డబ్బులు లేక అప్పు కోసం ప్రయత్నం చేస్తున్నాడు.అప్పు ఎక్కడ దొరక్కపోవడంతో మనస్థాపం చెందిన అతను శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకగా ఆదివారం ఉదయం సమయంలో గ్రామ రోడ్డు పక్కన పాడుబడిన రైస్ మిల్లులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని కనిపించాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

### ఏడుపాయల వన దుర్గ భవాని మాతనుదర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు.



మెదక్-మార్చి 29 :

మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం,, వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు . కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా భక్తులకు సౌకర్యాలు ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రతంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలను కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం సిబ్బంది శ్రీనివాస్,అర్చకులు పాల్గొన్నారు.

## వెల్లటూర్ గ్రామం లో నిషేధిత అలివి వలల పట్టివేత...




కొల్లాపూర్, మార్చి 29:

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం చిన్నంబావి మండల పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలలో నిషేధిత అలివి వలలతో అక్రమం గా కృష్ణా నది నీటిలో చేపల వేట సాగిస్తున్న జాలర్లపై పోలీసులు ఆదివారం తెల్లవారుజామున ఆకస్మిక దాడులు జరిపి పెద్ద ఎత్తున నిషేధిత అలివి వలలను పట్టుకొని పలువురు ఆంధ్ర జాలర్లను అదుపు లోకి తీసుకున్నారు. చిన్నం బావి మండలం వెల్లటూరు గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటల సమ యం లో తమకు అందిన నమ్మదగ్గ సమాచారంతో వనపర్తి జిల్లా పోలీసు సీఐ రత్నం, చిన్నంబావి మండల పోలీస్ ఎస్సై రామన్ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి కృష్ణానది తీరంలో చేపట్టిన ఈ ఆకస్మిక దాడులలో రెండు భారీ నిషేధిత అలివి వలలను స్వాధీనం చేసుకు న్నారు. ఈ దాడిలో ఒక నిందితుడు పరారవగా, మరొకరు రాజు (తండ్రి: కాశీనాథ్), పోలీసులకు పట్టుబడగా అతను ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడ ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు తెలియజేశారు. నిందితుడిని రిమాండ్‌లో ఉంచి సోమవారం వనపర్తి కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలియజేశారు.

### ఇద్దరు బాలికలను అపహరించి అత్యాచారానికి యత్నించిన ఇద్దరు యువకులు

### ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



నిర్మల్-మార్చి 29 :

నిన్న నిర్మల్ పట్టణంలోని సోఫి నగర్ ప్రాంతంలో ఇద్దరు బాలికలను అపహరించి, అత్యాచార యత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిం దితులు అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్ లను నిర్మల్ ఏఎస్పీ సా యి కిరణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు.కేసు వివరాల ప్రకారం, ఇద్దరు బాలికలను అపహరించి వారిపై అత్యాచార యత్నం చే యడానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, నిందితులపై పోక్సో చట్టం (POCSO Act) కింద కేసులు నమోదు చేయడమే కాకుండా, బాధిత బాలిక ఎస్సీ వర్గానికి చెందినది కావడంతో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం (SC/ST Atrocities Act) కింద కూడా కేసులు నమోదు చేయడం జరిగింది. బాలికలను అపహ రించి అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలపై నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్పష్టం చేశారు.

balagamtv100@gmail.com

# అప్పుడు షారుక్.. ఇప్పుడు సల్మాన్?



సీనియర్ హీరోల పాలిటి కల్పతరువుగా మారింది లేడీ సూపర్‌స్టార్ నయనతార. మొన్న సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు'తో కలిసి సందడి చేసిన ఈ అందాల భామ, ప్రస్తుతం బాలకృష్ణ, మలినేని గోపీ చంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో బాలయ్యకు జోడీగా నటిస్తున్నది. త్వరలోనే ఈ సినిమా షూట్‌లో కూడా జాయిన్ కానుంది.

ఇదిలావుంటే.. తాజాగా ఈ అగ్రతార మరో ప్రస్టేజియస్ మూవీకి కూడా సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది.సల్మాన్‌ఖాన్ హీరోగా పైడిపల్లి వంశీ దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాత దిల్‌రాజు నిర్మించనున్న బాలీవుడ్ సినిమాలో నయనతార కథానాయికగా ఎంపికైందట. ఇప్పటికే షారుక్‌ఖాన్‌కు జోడీగా 'జవాన్' చిత్రంలో నటించి, బాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నది నయనతార. ఇప్పుడామె సల్మాన్‌తో జతకట్టనుండటం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సల్మాన్ 'మాతృభూమి' అనే సినిమా చేస్తున్నారు. అది పూర్తయిన వెంటనే వంశీ పైడిపల్లి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.

# 'ధురంధర్ 2' బాక్సాఫీస్ సునామీ



'బాహుబలి 2' రికార్డులు బద్దలు, ఓవర్సీస్‌లో కొత్త చరిత్ర బాక్సాఫీస్ వద్ద ధురంధర్ 2 సృష్టిస్తున్న కలెక్షన్ల సునామీ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. విడుదలైన కేవలం కొన్ని రోజుల్లోనే ఈ సినిమా అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకుంటూ భారతీయ సినిమా చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాస్తోంది. ఇప్పటికే అత్యంత వేగంగా రూ.1200 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రంగా సంచలన రికార్డు సృష్టించిన ఈ మూవీ, ఇప్పుడు మరో భారీ మైలురాయిని అందుకుంది. దాదాపు తొమ్మిదేళ్ల క్రితం దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి 2: ది కన్‌క్లూజన్ భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో రికార్డులను నెలకొల్పింది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం సాధించిన కలెక్షన్లు ఇప్పటివరకు ఎవరికీ అందని ఎత్తులో నిలిచాయి.నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద 'బాహుబలి 2' తన పూర్తి రన్‌లో సుమారు 22 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించి ఆల్ టైమ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ రికార్డు గత తొమ్మిదేళ్లుగా ఎలాంటి భారీ సినిమాలు వచ్చినా చెదరలేదు. అయితే ఇప్పుడు ఆ అజేయ రికార్డును 'ధురంధర్ 2' చెరిపేసింది. కేవలం 9 రోజుల్లోనే ఈ చిత్రం 22.1 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటేసి ఓవర్సీస్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక సినిమా తన పూర్తి రన్‌లో సాధించిన మైలురాయిని, మరొక సినిమా విడుదలైన 10 రోజులు కూడా గడవకముందే అధిగమించడం విశేషం.ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన, భారీగా పెరుగుతున్న డిమాండ్ ఈ చిత్రాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా విదేశీ మార్కెట్లలో ఈ సినిమా చూపిస్తున్న దూకుడు ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'ధురంధర్ 2' ఫుల్ రన్ ముగిసే సమయానికి ఇంకా ఎన్నో అసాధ్యమైన రికార్డులను సుసాధ్యం చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కొనసాగిస్తున్న జోరు చూస్తుంటే, భారతీయ సినిమా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి

### సల్మాన్ ఖాన్ గ్రాండ్ ఎంట్రీ

# ప్రభాస్‌తో ఫైట్‌కు రంగం సిద్ధం



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ప్రతి ఈద్ పండుగకు తన సినిమాలను విడుదల చేయడం చాలా కాలంగా వస్తున్న ట్రెండ్. మధ్యలో కొన్నేళ్లు గ్యాప్ వచ్చినా, మళ్లీ అదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. 2027 ఈద్ సందర్భంగా అభిమానులకు భారీ కానుక ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సల్మాన్ ఖాన్ తన తదుపరి సినిమాను ప్రముఖ తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో చేయనున్న విషయం ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ హై-స్కేల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 14 ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా తెరకెక్కించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. ముంబైలోని గోరేగావ్‌లో ప్రత్యేకంగా ఒక మినీ సిటీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు సమాచారం. ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. విజువల్‌గా కూడా ఈ సినిమా హాలీవుడ్ స్థాయిలో ఉండేలా ప్లాన్ చేస్తున్నారని టాక్. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఏంటంటే బాక్సాఫీస్ పోటీ. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం స్పిరిట్ ఇప్పటికే 2027లో విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీ విడుదల తేదీ మారి ఈద్‌కు వస్తే, సల్మాన్ సినిమా తో భారీ పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి.ఇద్దరూ దేశంలోనే అగ్ర తారలు కావడంతో, ఈ రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే బా క్సా ఫీస్ వద్ద చారిత్రాత్మకపోటీ నెలకొనడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులు ఒకేసారి ఢీకొనకుండా మేకర్స్ జాగ్రత్త పడే అవకాశమూ ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తానికి, 2027ఈద్‌బాక్సాఫీస్ పోరాటం ఇప్పటి నుంచే హాట్ టాపి క్‌గా మారింది. సల్మాన్‌ఖాన్ తన మాస్ అప్పీల్‌తో మరోసారి థియేటర్లను షేక్ చేయడానికిసిద్ధమవుతుండగా,ప్రభాస్‌తో ఎదురెదురైతే అది ఇండియన్ సినిమా చరిత్రలోనే భారీ క్లాష్‌గా నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# మాఫియా డాన్‌గా మెగాస్టార్?



'మన శంకరవరప్రసాద్‌గారు' గ్రాండ్ సక్సెస్‌తో మంచి జోష్ మీదున్న చిరంజీవి, నెక్స్ట్ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 20 నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలుకానుంది. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్ సినిమా కావడంతో అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ సినిమా కథకు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ తాజాగా వెలుగు చూసింది. ఈ మాస్ ఎంటర్‌టైనర్ సెకండ్ హాఫ్‌లో ఓ ఆసక్తికరమైన ఫ్లాష్‌బ్యాక్‌ను దర్శకుడు బాబీ డిజైన్ చేశారట.ఈ ఎపిసోడ్‌లో భారీ యాక్షన్ బ్లాక్‌లు ఉంటాయని తెలిసింది. మరో విషయం ఏంటంటే.. ఈ ఫ్లాష్‌బ్యాక్‌లో మెగాస్టార్ పాత్ర మాఫియా నేపథ్యంలో ఉంటుందట. అందుకే పూర్తిస్థాయి మాస్ అవతార్‌లో చిరంజీవి పాత్రను బాబీ డిజైన్ చేసినట్టు సమాచారం. ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో చిరంజీవి కొత్తగా కనిపిస్తారని ఇన్‌సైడ్ టాక్. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాతలు వెంకట్ కె.నారాయణ, లోహిత్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సివుంది.

# రామ్‌చరణ్ నా ప్రాణం కంటే ఎక్కువ: అల్లు అర్జున్



మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా అడుగుపెట్టినా, తనకంటూ ఒక ప్రత్యేకమైన సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న 'ఐకాన్ స్టార్' అల్లు అర్జున్ ప్రస్థానం ఇప్పుడు జాతీయ స్థాయికి చేరింది. ముఖ్యంగా 'పుష్ప' చిత్రంతో ఉత్తరాదిని ఊపేసిన బన్నీ, అక్కడ ఒక స్టార్ హీరోగా సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటువంటి తరుణంలో ఆయన మనసులో ఉన్న అభిమాన హీరో ఎవరు అనే విషయం గురించి తెలుసుకుందాం. విషయాలు ఇప్పుడు మళ్ళీ చర్చకు వస్తున్నాయి. ఒక పాత వీడియోలో అల్లు అర్జున్ ఈ విషయాన్ని చెప్పారు.అల్లు అర్జున్ వ్యక్తిత్వంలో, డ్యాన్స్‌లో, నటనలో మెగాస్టార్ చిరంజీవి ఛాయలు స్పష్టంగా కనిపిస్తాయి. చిన్నప్పటి నుంచి చిరంజీవి సినిమాలను చూస్తూ, ఆయన మేనరిజమ్స్‌ను ఒంటబట్టించుకున్న బన్నీకి మెగాస్టారే సర్వస్వం. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చిరంజీవి సినిమాల్లో కనిపించిన దగ్గరి నుండి నేడు గ్లోబల్ స్టార్‌గా ఎదిగే వరకు, తన ప్రతి విజయాన్ని మెగాస్టార్‌కే అంకితం ఇస్తూ వచ్చారు బన్నీ. సాధారణంగా పవన్ కళ్యాణ్ అంటే అల్లు అర్జున్ కు ఉన్న గౌరవం అందరికీ తెలిసిందే. కానీ, మెగాస్టార్ తర్వాత బన్నీ అంతలా ప్రేమించే, ఆరాధించే మరో హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. గతంలో ఒక వేదికపై బన్నీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. 'రామ్ చరణ్ నా ప్రాణం.. నా ప్రాణం కంటే ఎక్కువ.. నేను ఒక హీరోగా కాకుండా, ఒక అభిమానిగా చెబుతున్నా.. చరణ్ నంబర్ వన్ స్థానంలో ఉండాలని కోరుకునే మొదటి వ్యక్తిని నేనే' అని బన్నీ ఎంతో ఆవేశంగా, ఆప్యాయంగా చెప్పుకొచ్చారు.పవన్ కళ్యాణ్ గురించి ప్రస్తావిస్తూ.. 'ఆయన చూడని రేంజ్ లేదు, ఆయన స్థాయి అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ స్థాయికి చరణ్ వెళ్తున్నాడు, వెళ్లాలి కూడా. రాబోయే 25 ఏళ్లు చరణ్ ఒక ధ్రువతారలా వెలగాలని కోరుకుంటున్నాను' అని అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు వారిద్దరి మధ్య ఉన్న విడదీయరాని బంధానికి నిదర్శనం. కొన్నాళ్లుగా మెగా-అల్లు కుటుంబాల మధ్య గ్యాప్ వచ్చిందని, ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు దూరాన్ని పెంచాయని పుకార్లు షికార్లు చేశాయి. అయితే, ఇటీవల జరిగిన అల్లు శిరీష్ వివాహ వేడుకల్లో చరణ్, బన్నీ ఇద్దరూ ఎంతో క్లోజ్‌గా మెలిగి, సరదాగా ముచ్చటించుకుంటూ కనిపించారు. ఈ దృశ్యాలు చూశాక మెగా అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కుటుంబాల మధ్య ఎన్ని చర్చలు జరిగినా, ఈ ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఉన్న ప్రేమానురాగాలు మాత్రం ఎప్పటికీ తగ్గవని ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయి.

# 'లుంగీ మ్యాన్'గా సిద్ధూ..?



యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డను తన సొంత పేరుతో కంటే 'టిల్లూ' అనే ఎక్కువమంది పిలుస్తుంటారు. 'డీజే టిల్లు'గా ఆయన అంతగా రిజిస్టరైపోయారు జనాల్లో. ఏదేమైనా సిద్ధుకి కామెడీ బాగా కలిసొచ్చింది. అందుకే.. 'డీజే టిల్లు' ఫ్రాంచైజీని మించే మరో కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ఆయన సమాయత్తమవుతున్నట్టు తెలిసింది. ఈ తాజా సినిమాకు 'లుంగీ మ్యాన్' అనే టైటిల్ అనుకుంటున్నారటఅనిల్ అనే కొత్త కుర్రాడు ఈ సినిమాను డైరెక్ట్ చేస్తాడట. 'డీజే టిల్లు' మాదిరిగానే హైదరాబాద్ బేస్డ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనున్నట్టు వినికిడి. సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించనున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవలే గప్‌చుప్‌గా జరిగాయట. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్టు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.

# రాబోయే బాక్సాఫీస్ తుఫానులన్నీ తెలుగు సినిమాలవే

### 'ధురంధర్2' హిట్ అయినా..




ధురంధర్' సంచలన విజయం సాధించడంతో సంతోషపడుతున్న బాలీవుడ్ పెద్దలకు మళ్లీ నిరాశే మిగలనుంది. ఎందుకంటే రాబోయే కాలంలో బాలీవుడ్ నుంచి బ్లాక్ బస్టర్ కొట్టే సినిమాలేవీ కనుచూపుమేరలో కనపడటంలేదు. అన్నీ తెలుగు పాన్ ఇండియా సినిమాల హవానే కనపడుతోంది. కాకపోతే ధురంధర్2 అనేది బాలీవుడ్ పరువు కాపాడిందని చెప్పొచ్చు. భవిష్యత్తును పరిశీలిస్తే మాత్రం భారతీయ సినిమా గమనాన్ని నిర్దేశించేది మన టాలీవుడ్ మాత్రమేనని స్పష్టమవుతోంది. కనుచూపు మేరలో హిందీ పరిశ్రమ నుండి 'ధురంధర్' స్థాయి పోటీ ఇచ్చే సినిమాలు ఏవీ కనపడటంలేదు. ఒక్క టాలీవుడ్ మినహా.రాబోయే మూడేళ్ల క్యాలెండర్‌ను గమనిస్తే, ప్రేక్షకుల్లో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న టాప్-10 సినిమాల్లో అత్యధికం మన తెలుగువే ఉండటం విశేషం. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' గ్లింప్స్‌తోనే అంచనాలను ఆకాశానికి తీసుకెళ్లింది. దీనికి తోడు చరణ్ - సుకుమార్ కాంబోలో రాబోయే ప్రాజెక్ట్ 'రంగస్థలం' మ్యాజిక్‌ను రిపీట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అటు ప్రభాస్ - సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పై ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇది ఇండియన్ సినిమా రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.కేవలం కమర్షియల్ మాస్ సినిమాలు మాత్రమే కాదు, వైవిధ్యమైన ప్రయోగాలతో కూడా తెలుగు దర్శకులు బాలీవుడ్‌ను వెనక్కి నెట్టేస్తున్నారు. మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో 2027 ఏప్రిల్ లో రాబోతున్న వారణాసి 120 సినిమాల్లో విడుదల కాబోతోంది. ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రాబోయే 'డ్రాగన్', ప్రభాస్ 'ఫౌజి', కల్కి2 వంటి చిత్రాలు జాతీయ స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీ కలయికలో రాబోయే సినిమాపై భారీ అంచనాలున్నాయి.రాజమౌళి, సుకుమార్, సందీప్ వంగా, నాగ్ అశ్విన్, ప్రశాంత్ నీల్ వంటి దర్శకులు భారతీయ సినిమాకు కొత్త పాఠాలు నేర్పుతుంటే, తెలుగు హీరోలు తమ మార్కెట్‌ను జపాన్ నుండి అమెరికా వరకు గ్లోబల్ స్థాయికి విస్తరించుకుంటున్నారు. దేశవ్యాప్త ప్రభావాన్ని చూపే సత్తా ఉన్న దర్శకులు లేదా నటులు ప్రస్తుతం బాలీవుడ్ కంటే టాలీవుడ్‌లోనే ఎక్కువగా ఉన్నారని చెప్పొచ్చు. భారతదేశ సినీ రంగాన్ని భవిష్యత్తులో టాలీవుడ్ ఏవిధంగా శాసించబోతోంది అనేదానికి రాబోతున్న సినిమాలే ఒక ఉదాహరణ.

# వెంకీ- కల్యాణ్ రామ్- అనిల్ రావిపూడి : ఇంకో బ్లాక్ బస్టర్ రెడీ



విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ చిత్రాన్ని రూపొందిస్తోన్నారు. వెంకటేష్-అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తోన్న అయిదో సినిమా ఇది. అలాగే కల్యాణ్ రామ్ తో రీయూనిట్ కావడం ఇది రెండోసారి. ఆయా మూవీలన్నీ కూడా ఇండస్ట్రీ హిట్ కొట్టినవే కావడం వల్ల ఈ లేటెస్ట్ ఫిల్మ్ పైనా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దీని విడుదల తేదీ కూడా వెల్లడైంది అప్పుడే.ఈ భారీ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ నిర్మిస్తోంది. సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ మూవీకి ఇంకా టైటిల్ ఖరారు కాలేదు. 2027 సంక్రాంతి ఎంటర్‌టైనర్‌గా విడుదల కాబోతోంది. దీనికి VenkyAnil5, NkrAR2 అనే వర్కింగ్ టైటిల్స్ ఖరారయ్యాయి. భగవంత్ కేసరి, మన శంకర వరప్రసాద్ గారు వంటి వరుస విజయాలందించిన షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో సాహు గారపాటి ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను సురేష్ ప్రొడక్షన్స్, అర్చన సంయుక్తంగా సమర్పించనున్నాయి. జీ స్టూడియోస్ సహనిర్మాతగా చేరింది.ఈ సినిమా అనిల్ రావిపూడికి వెంకటేష్‌తో అయిదో ప్రాజెక్ట్. గతంలో ఎఫ్ 2, ఎఫ్ 3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు వంటి విజయవంత చిత్రాల తర్వాత వీరిద్దరి కలయికలో రానుంది.నందమూరి కళ్యాణ్ రామ్ తొలి బ్లాక్ బస్టర్ పటాస్ కుదర్శకత్వం వహించింది అనిల్ రావిపూడే. ఈ విజయం తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో కల్యాణ్ రామ్ నటిస్తోండటం ఇది రెండోసారి.